శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో వేమిరెడ్డి దంపతులు





**కోవూరు, జూన్ 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఆదివారం నిర్వహించిన సుపరిపాన తొలి అడుగు కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు పాల్గొన్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంనూ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడాది పాలన విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, ప్రజలు జీవన ప్రమాణాలు పెంచేందుకు అంతా కలిసి పని చేద్దామని ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ప్రభుత్వం , పార్టీ కలిసి సమన్వయంతో పనిచేస్తే మరిన్ని విజయాలు సాధించే అవకాశం ఉందన్నారు. ఏడాది కూటమి పాలన విజయంపై జులై 2 నుంచి ఇంటింటికీ ప్రచారం మొదలు పెట్టాలని ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే క్రమంలో కూటమి భాగస్వాములంతా కలిసి ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో ప్రత్యేకంగా భేటీ అయి పలు విషయాలను చర్చించారు.

## రాష్ట్ర టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలిరూరల్, జూన్29 ప్రభాతవార్త** తెలుగుదేశంపార్టీ జాతీయ అద్యక్షుడు, రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఆదివారం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్రమంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, పార్టీ జిల్లా అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా నేతలకు సిఎం చంద్రబాబునాయుడు దిశానిర్దేశం చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారంపై చర్చ, జులై 2వ తేదీ నుంచి సుపరిపాలనలో తొలిఅడుగు, ఇంటింటి ప్రచారం నిర్వహరణ, పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై నేతలతో సిఎం చంద్రబాబునాయుడు మాట్లాడారు.

## స్వామివారి ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే



**కావలిరూరల్, జూన్ 29 ప్రభాతవార్త** కావలిరూరల్ మండలం సర్వాయపాలెం పంచాయితి మాతి నవారిపాలెం గ్రామంలో జరిగిన శ్రీరాములవారి తిరునాళ్ల కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం కావలి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ఎమ్మెల్యే దగుమాటి కోరారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యే దగుమాటికి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల టిడిపి ప్రధానకార్యదర్శి ఉప్పాల వెంకటరావు, టిడిపి నాయకలు, కార్యకర్తలు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి



**నెల్లూరు, జూన్ 29, ప్రభాతవార్త– విద్య :** ప్రముఖపుణ్య క్షేత్రం అయిన విజవాడ ఇంద్రకీలాద్రి పై వెలసియున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని ఆదివారం నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలుగావించి , మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అదికారులు ఆయనను సాదర స్వాగతం పలికారు. దర్శనం అనంతరం అధికారులు ఆయనకు శాలువాతో తస్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదలు అందజేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతు రాష్ట్ర ప్రజలు అమ్మవారి ఆశీర్వచనాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "పవన్ "ఏడాది పాలనపూరైన సందర్బంగా "వారాహి" అమ్మవారికి ప్రత్యేక పూజలు



**నెల్లూరు, జూన్ 29, ప్రభాతవార్త–విద్య :** రాష్ట్రంలో కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చి, డిప్యూటీ సిఎంగా పవన్ కళ్యాణ్ రాష్ట్ర పాలన సాగించి ఏడాది పూరైన సందర్భంగా ఆదివారం రాత్రి నగరంలోని స్థానిక 1వ డివిజన్ పరిధిలోని నాలుగోమైలు సెంటర్ గంగమ్మ ఆలయంలో జనసేన నాయకులు పవన్,సుజిత దంపతుల ఆధ్వర్యంలో శ్రీ వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ముఖ్యఅతిధులుగా జనసేన పార్టీ కోర్ కమిటి సభ్యులు నూనెమల్లిఖార్జునయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,విజలక్ష్మీ దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు రాష్ట్ర ప్రజల ప్రేమ, వారాహి అమ్మవారి అనుగ్రహంతో దేశంలో మరే ఇతర పార్టీకి సాధ్యం కాని విధంగా నూటికి నూరుశాతం స్ట్రైక్ రేట్‌తో తమ పార్టీ జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించటం జరిగిందన్నారు. ప్రజాబిష్టంగా సాగుత్ను పవన్ కళ్యాణ్ పాలకు ఎటువంటి ఆటంకం కలుగకుండా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. తమ పార్టీ మహిళా నేతలు వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయటం సంతోషంగా ఉందన్నారు. మహిళల భద్రతకు అధిక ప్రాదాన్యతను ఇచ్చే డిప్యూటీ సిఎం పవన్ ఆధ్వర్యలో తప్పి పోయిన ఆడ బిడ్డని కేవలం 48 గంటల్లో తిరిగి కనుకోవడ్డం జరిగిందని ఇది కూటమి ప్రభుత్వ విజయమన్నారు. జనసేన రాష్ట్ర నాయకులు సుందరరామిరెడ్డి, స్థానిక నాయకులు పవన్ యాదవ్,ప్రశాంత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జూన్ 29, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 178 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 32.515టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 700, ఎస్ఎఫ్‌సికి 425, పెన్నా డెల్టాకు 2500, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 92.272మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు .

# విధులు సరే పారిశుధ్యానికి నిధులేవి..?





**నెల్లూరు, జూన్ 29, ప్రభాతవార్త–వైద్యం** వైద్య రంగంలో అందరిని లక్ష్య సాధన వైపు ముందుకు నడిపి, జిల్లా అంతటికి పారిశుధ్యంపై అవగాహన కల్పించే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం, మె రుగైన పారిశుధ్యం వైపు దృష్టి సారించలేకపోతోంది. ఈ కార్యాలయ ప్రాంగణమంతా ఎటు చూసినా పిచ్చి మొక్కలు, శిధిల భవనాల గుట్టలు, పాడుపడ్డ వాహనాలు, కంకర తేలిన రోడ్లు దర్శనమిస్తుంటాయి. కార్యాలయ ప్రాంగణమంతా అస్తవ్యస్తంగా ఉం టుంది. ఈ విషయంలో డీఎంఅండ్ హెచ్ఓ గాని, అక్కడ విధులు నిర్వహించే వైద్యులు, సిబ్బంది గాని తమకేమి పట్టనట్లుగా వ్యవహారిస్తూ ఉంటారు. ఈ ప్రాంగణంలో వాహనాలు రాకపోకలు సాగించే రోడ్డుకు కేటాయించిన ప్రాంతమంతా కం కర తేలి, నడిచేందుకు కూడా అనువుగా లేని పరి స్థితులు గోచరిస్తూ ఉంటాయి. రాకపోకలకు ఏ మా త్రం అనుకూలంగా ఉండదు. ఇక మిగిలిన ప్రాం గణం ఎక్కువ భాగం పిచ్చి మొక్కలతో దర్శన మిస్తూ ఉంటుంది. దోమలను నివారించే వైద్యులు ఉన్న ఈ కార్యాలయంలో ఎంతో కాలంగా ఉండే పిచ్చి మొక్కల కారణంగా దోమలు వ్యాప్తి చెందుతూ ఉండడం పరిపాటిగా మారింది. దోమలను నివారిస్తే వ్యాధులు దరిచేరవన్న వైద్యుల ఉపన్యాసాలు కేవ లం వేదికలకు మాత్రమే పరిమితం అన్న చందంగా ఈ కార్యాలయ ప్రాంగణమంతా తయారైంది. అంతే కాదు శిధిలమైన భవనాల వ్యర్థాలన్నీ ఆఫీసు ప్రాంగణం ముందు భాగంలోనే దర్శనమిస్తుంటాయి. ఈ పాడుబడ్డ భవనాల వ్యర్థాలు సంవత్సరాల తరబడి అలాగే గుట్టలు గుట్టలుగా ఉంటున్నా, ఈ వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదామన్న ఆలోచన ఎవరిలోనూ గోచరించదు కార్యాలయ ప్రాంగణానికి పక్కనే కాలం చెల్లిన వాహనాలు కూడా దర్శనమిస్తూ ఉంటాయి. ఎటు చూసినా అపరిశుభ్ర వాతావరనం ఈ ప్రాంగణం యొక్క ప్రత్యేకత అన్నట్లుగా ఉంటుంది. ఇటీవల స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని కూడా నిర్వహించి కేవలం కార్యాలయం ముందున్న కొంత భాగంలో మాత్రమే చెత్తాచెదారాలను తొలగించి చేతులు దులుపుకున్న అధికారులకు మొత్తం కార్యాలయ ప్రాంగణమంతా పరిశుభ్రంగా ఉంచుదాం అన్న ధ్యాస ఎందుకు కలగడం లేదో ఓ సారి ఆలోచించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం జిల్లా అంతటా డయేరియా వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు కూడా జరుగుతున్నాయి. సీజనల్ వ్యాధులపై నిత్యం అవగాహన కల్పించే దిశగా అధికారులు ప్రజలను చైతన్యం చేస్తుంటారు. ఇంతటి పరిస్థితి ఉన్న ఈ కార్యాలయం యొక్క ప్రాంగణాన్ని ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టి ఎందుకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించలేకపోతున్నారో తెలుసుకోవాలన్న కుతహలం అందరిలోనూ ఉంది.





## టీడీపీ మండల ప్రధాన కార్యదర్శిగా కొండప నాయుడు



**దగదర్తి, జూన్ 29, ప్రభాతవార్త** దగదర్తి మండల టీడీపీ మండల ప్రధాన కార్యదర్శిగా వింజం కొండప నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కొండప నాయుడు మాట్లాడుతూ.. తనను మండల ప్రధాన కార్యదర్శిగా ఎంపికచేసినందుకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కొండపి నాయు డును తననివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొండపనాయుడుకి పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువా పూలమాలతో సత్కరించారు.

## చిన్నారిపై లైంగిక దాడి



**ఇందుకూరుపేట, జూన్ 29, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని లేబూరులో నాలుగో తరగతి చదువుతున్న చిన్నారిపై అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గత కొద్ది నెలలుగా చిన్నారిపై లైంగిక దాడి జరుపుతుండటంతో ఆదివారం వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు చిన్నారిని మందలించడంతో జరిగిన విషయం తల్లిదండ్రుల ముందు ఒప్పుకొని కన్నీరుమున్నీరైంది. నిందితుడు పరారీలో ఉన్నాడు. విషయం తెలుసుకున్న ఎస్సై నాగార్జునరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రొట్టెల పండుగ ఏర్పాట్లను పరిశీలించిన జనసేన నేత దుగ్గిశెట్టి



**నెల్లూరు, జూన్ 29, ప్రభాతవార్త – విద్య :** మతసామరస్యానికి ప్రతీకకగా నిలిచే బారాషాహిద్ దర్గారొట్టెల పండుగ జులై 6నుండి జరుగనుందని జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం ఆయన రొట్టెల పండుగ ఏర్పాట్లను జనసేన నేతలతో కలిసి పరిశీలించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సుజయ్‌బాబు మాట్లాడుతు జిల్లాకే ప్రత్యేకమైన రొట్టెల పండుగ జులై 6నుండి 10వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఈ పండుగల్లో పాల్గొనేందుకు దేశ విదేశాల నుండి భక్తులు వస్తారన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ,కందుల దుర్గేష్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేలా చర్యలు తీసుకోవటంలో నిమగ్నులైయ్యారాన్నరు. గత ఐదు సంవత్సరాలుగా తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ అధికారంలోకి రావటానికి పూజలు చేయటం జరిగిందని, తమ కోరికలు నెరవేరి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటం జరిగిందన్నారు. రొట్టెల పండుగకు తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాన్‌ను సైతం ఆహ్వానించామని, ఆయన కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. అందరూ సమీష్టిగా పనిచేసి ఈ పండుగను విజయవంతం చెయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొవూరు నాయకులు చప్పిడి శ్రీనివాసులురెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్లు కోలా విజయలక్ష్మీ,నాగరత్నం, జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, నాయకులు భవాని నాయుడు, అజయ్‌బాబు, పెడాడ ఆనందరావు, రాము, చుక్కల భీమయ్య, ఉదయ్‌కిరణ్, కిషోర్, బార్గవ్, నితీష్, చరన్, మల్లిక, రాజేశ్వరి, వెంకీ, హరీష్ , మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## వెంగళరావు నగర్ లో కార్డెన్ సెర్చ్

### - పత్రాలు లేని 45 బైకులు - ఒక ఆటో స్వాధీనం





**నెల్లూరు క్రైమ్, జూన్ 29, ప్రభాతవార్త :** జిల్లాలో అసాంఘీక కార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యంగా కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ స్పష్టం చేశారు. సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి వేదాయపాలెం టౌన్ పరిధిలోని వెంగళరావు నగర్ ప్రాంతంలో తి బ్లాక్ నందు తెల్లవారుజామున కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. నలుగురు సీఐలు, నలుగురు ఎస్సైలు స్పెషల్ పార్టీలతో కలిపి సుమారు 45 మందితో 450కి పైగా ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని 45 బైకులు, 1 ఆటో స్వాధీనం, 6 మంది స్థానికేతరులను గుర్తించి, వేలిముద్రలు సేకరించి, కౌన్సెలింగ్ నిర్వహించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ, శాంతి భద్రతలను పరిరక్షణ, అసాంఘీక శక్తుల ఏరివేతే లక్ష్యంగా ఈ తనిఖీలు కొనసాగాయి. జిల్లాలో అసాంఘీకకార్యకలాపాల నిర్మూలనకు కఠిన ఆదేశాలున్నాయని, అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు నమోదు చేస్తామని పోలీస్ అధికారులు స్పష్టం చేశారు.

పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, వెండి, బంగారు వంటి చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా ఈ తనిఖీలు కొనసాగాయి. వెంగళ రావు నగర్ లోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పోలీసులు శోధించారు. ఈ తనిఖీలలో వేదయపాలెం, దర్గామిట్ట, సంతపేట, నవాబుపేట సిఐలు శ్రీనివాసరావు, ఎం రోశయ్య, దశరథ రామారావు, వేణుగోపాల్ రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లికి విశేష పూజలు



**విడవలూరు, జూన్ 29, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వెలసియున్న అంకమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఉదయం నుండి అభిషేకాలు, కుంకుమ అర్చన, రాత్రి పల్లకి సేవ భక్తులచే అత్యంత వైభవంగా అర్చకులు కొర్నాగిరి ఆధ్వర్యంలో చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఆలయ సేవకులు వ్యవకరించారు.

## 6వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి



బుచ్చి జూన్ 29 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం లోని అంబేద్కర్ భవనంలో జరిగేజిల్లా కార్మిక సంఘం 6 వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఆటో కార్మిక సంఘం జిల్లా అద్యక్ష ,కార్యదర్శులు డి రాధయ్య,పి .రాజయ్య లు పిలుపునిచ్చారు. ఆదివారం జరిగిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతు జిల్లాలో 7 వేల మంది కార్మిక వర్గానికి నాయకత్వం వహిస్తు అతిపెద్ద గుర్తింపు పొందిన కార్మిక సంఘంగా కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తుందని అన్నారు.అనంతరం ఆటో జిల్లా అద్యక్ష కార్యదర్శులు మారుబోయిన రాజా,కోలగట్ల సురేష్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వాలు,ట్రాన్స్ పోర్టు రంగ కార్మికులపై అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేఖ విధానాలు నిరసిస్తు ఎప్పటికప్పుడు కార్యక్రమాలు రూపొందిస్తు పోరాటం సాగిస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం 15000 రూపాయాలు వాహన మిత్ర పథకం ద్వారా ఇస్తానన్న హామి ఇచ్చి ప్రభుత్వం చ్చి సంవత్సరం పూర్తి అయినా ఇంత వరకు ఇవ్వలేదని అన్నారు. జులై 9 న దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆటో కార్మిక సంఘం సహాయ కార్యదర్శి నున్న సురేష్, బుచ్చి మండలం ఆటోనాయకులు వడ్డే మాల్యాద్రి, బి దుర్గ, పి రమేష్, బి మల్లికార్జున ఎం.బాలకృష్ణా, ఎ.శ్రీనివాసులు, జి .నాగరాజు, వి .శ్రీనివాసులు, కె.వెంకటేశ్వర్లు, ఎస్కె ఖాజా పాల్గోన్నారు.

## వలేటివారిపాలెంలో గ్రోమోర్ సెంటర్ ప్రారంభం



**వలేటివారిపాలెం జూన్ 29, ప్రభాతవార్త** వలేటివారిపాలెంలోని కోరమండల్ కంపెనీకి చెందిన గ్రోమోర్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఏరియా మేనేజర్ శంకర్‌రెడ్డి రైతులకు సూచించారు.ఆదివారం ఈ సెంటర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు,పురుగుమందులు,విత్తనాల స్ప్రేయర్లు,పశువుల దాణా మరియు బీమా సౌకర్యం అందుబాటులో ఉన్నాయన్నారు.అదేవిధంగా డ్రోన్ స్ప్రేయింగ్‌లను తక్కువ ధరలకు అందిస్తున్నట్లు తెలిపారు.ఆధునిక పరిజ్ఞానంతోకూడిన గ్రోమోర్ యాప్ అందుబాటులో ఉందన్నారు. అని న్నరకాల డిజిటల్ పేమెంట్స్ సౌకర్యం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా మార్కెటింగ్ మేనేజర్ గోపి,ఏరియా ఆడిటర్ వసంత, స్థానిక మేనేజర్ రమణయ్య, మద్దులూరి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## షర్మిల రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు గర్హనీయం



నెల్లూరు క్రైమ్, జూన్ 29, ప్రభాతవార్త : సిటీ కాంగ్రెస్ పంచ్ ప్రభాకర్ ను వెంటనే అరెస్టు చేయాలి సంజయ్ నెల్లూరు పిసిసి అధ్యక్షురాలు శ్రీమతి షర్మిల రెడ్డి పై సోషల్ మీడియా ద్వారా పంచ్ ప్రభాకర్ చేసిన అమానుష వ్యాఖ్యలను ఖండిస్తూ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కే సంజయ్ కుమార్ తెలిపారు. గత శుక్రవారం ఒక యూట్యూబ్ ఛానల్ లో వైసిపి మీడియా విభాగానికి చెందిన వ్యక్తిగా ప్రచారం చేసుకునే చీనేపల్లి,ప్రభాకర్ రెడ్డి అలియాస్ పంచ్ ప్రభాకర్ ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు మనోభావాలు దెబ్బతినేలా, అసభ్యకరంగా సభ్య సమాజం తలదించుకునేలా బాధ్యతారహితంగా, బూతు మాటలు మాట్లాడటం సమంజసం కాదని, అలాంటి వ్యక్తిపై కఠినమైన శిక్షలు విధించాలని కోరారు. ఎన్నారై గా ఉంటూ అమెరికాలో తల దాచుకొని ఇక్కడి పార్టీ నాయకులను, గతంలో న్యాయమూర్తులను కించపరిచే విధంగా మాట్లాడటం, అతనిపై సిబిఐ ఎంక్వయిరీ చేస్తున్నా, ఇంకా కాలయాపన చేయకుండా అతన్ని ఇండియాకి తీసుకువచ్చి కఠినంగా శిక్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అడ్వకేట్ సుధీర్ కోరారు. సిటీ కాంగ్రెస్ నాయకులు ప్లకార్డులు ద్వారా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి కేసు నమోదు చేశారు కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అల్లాఉద్దీన్, ధనుంజయ్, నెహెమ్యా, సేవాదళ్ సుజాత, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూర్జహాన్, అష్రాఫ్, ఇర్ఫాన్,నజీర్ అహ్మద్ మల్లిక తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనుల్లో స్థానిక ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి



నెల్లూరు రూరల్, జూన్ 29 ప్రభాతవార్త నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 20వ డివిజన్ కావేరి అవెన్యూలో 27 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు మరియు డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 20వ డివిజన్ అభివృద్ధికి 4 కోట్ల50 లక్షల రూపాయలు నిధులు కేటాయించాం. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఈ రోడ్లు మరియు డ్రైన్ ను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందిస్తాం. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అభివృద్ధి పనులలో స్థానిక ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిపై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, కో క్లస్టర్ ఇంచార్జ్ ఖాదర్ భాష, స్థానిక కార్పొరేటర్ చేజర్ల మహేష్, నెల్లూరు రూరల్ టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాలకుర్తి శ్రీనివాసులు, 20వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు దారా మల్లి, టిడిపి నాయకులు దిలీప్ రెడ్డి, అన్నంగి రమణయ్య, పిచ్చిరెడ్డి, భాస్కర్ రెడ్డి, పోతురాజు రవి, మాసా శ్రీనివాసులు, గంటా డేవిడ్, శ్రీధర్ రెడ్డి, మధు, శ్రీనివాసులురెడ్డి, నాటకరాణి నవీన్, బాల సిద్ధయ్య, ఎం.సీ. సుబ్రహ్మణ్యం, శ్రీకాంత్, నాదముని, అశోక్, దిలీప్, సీనయ్య, విజయ్ కుమార్, ప్రేమ్ సాగర్, అబ్రహం, చేజర్ల కవిత, అల్లం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్‌పేట దర్గాను దర్శించిన స్టేట్ వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్లు



**అనుమసముద్రంపేట, జూన్29ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీహజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్‌రసూల్ వారి దర్గాను రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్లు రూహుల్లా, ఖాజా లు ఆదివారం దర్శించుకున్నారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ కమిటీ సమావేశానికి నెల్లూరు కు వచ్చిన డైరెక్టర్లు సమావేశం అనంతరం ఏఎస్‌పేట దర్గాను దర్శించుకున్నారు. వారికి దర్గా ఇఒ షేక్ మొహమ్మద్ హుసేన్ సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక దర్శనం చేయించి స్వామివారి శేషవస్త్రాలను అందజేశారు. అలాగే దర్గా ఇమామ్ ప్రత్యేకదువ చేశారు. ఈసందర్భంగా దర్గాలో అభివృద్ధి కార్యక్రమాలు పాలనా వ్యవహారాలపై ఇఒతో డైరెక్టర్లతో చర్చించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చైర్మెన్ ఆదేశానుసారం తమ కమిటీ సభ్యులందరూ జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలైన నెల్లూరు బారాషాహీద్ , కసుమూరు, ఏఎస్‌పేటదర్గాల అభివృద్ధి కంకణం కట్టుకొని ఉన్నామన్నారు. రానున్న రోజుల్లో ఈ మూడు దర్గాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో దర్గా అకౌంటెంట్ షేక్ ఖాజా హుసేన్, దర్గా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.చిన్నయ్య , సిబ్బంది పాల్గొన్నారు.

## నా తండ్రిపై కక్షతో కూడిన అక్రమ కేసులు బనాయించారు

- కాకాణి కుమార్తె కార్యకర్తలతో సమావేశం



**తోటపల్లిగూడూరు, జూన్ 29, ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గం తోటపల్లిగూడూరు మండలం వరకవిపూడి గ్రామంలో ఆదివారం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుమార్తె పూజిత ఆధ్వర్యంలో వైకాపా సీనియర్ నాయకులు స్థానిక సర్పంచ్ ఇసనాక రమేష్‌రెడ్డి స్వగృహంలో మండల వైకాపా స్థానిక నేతలు కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కార్యకర్తలకు, నేతలకు మనోధైర్యం కల్పించడంలో భాగంగా కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరు పర్యటన విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన సూచనలను ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తుంది. సమావేశం అనంతరం పూజిత పాత్రికేయులతో మాట్లాడారు. తన తండ్రిపై కక్షతో కూడిన అక్రమ కేసులు బనాయించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రిపై ఎలాంటి మచ్చ లేదన్నారు. నిర్దోషిగా నిర్భయంగా బయటకు వస్తారన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తపరిచారు.వైకాపా రాష్ట్ర నేత ఏపీ డైరీ మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్‌రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు ఉప్పల స్వర్ణలత, జడ్పీటీసీ శేషమ్మ, మన్యం సుబ్రహ్మణ్యం గౌడ్, మన్యం చిరంజీవి గౌడ్, చిల్లకూరు ప్రవీణ్ రెడ్డి, దువ్వూరు గంగాధర్‌రెడ్డి, చింతంరెడ్డి దశరథరామిరెడ్డి, చెరుకూరు శ్రీనివాసులు నాయుడు, వేముల శ్రీనివాసులు నాయుడు, తలమంచి సురేంద్రబాబు, కంజి శ్రీరాములు, కూరపాటి వెంకట కృష్ణారెడ్డి, ఈశ్వరయ్య, కోటశేఖర్‌రెడ్డి, మండల గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూసేకరణకు వ్యతిరేకంగా కదం తొక్కిన కర్షకులు

- పోలీసుల నిర్బంధాలను అధికమించి ముందుకు సాగిన కర్షకులు





**ఉలవపాడు, జూన్ 29, ప్రభాతవార్త :** కరేడులోని సోలార్ ప్లాంట్ నిర్మాణం కోసం బలవంతంగా జరుగుతున్న భూసేకరణ విరమించుకోవాలని భూసేకరణ కోసం చేసిన చేస్తున్న నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కరేడు భూ సేకరణ కు వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రాస్తారోకోకు పిలుపునిచ్చారు. ఎలాగైనా రాస్తారోకోని ఆపాలని పోలీసు యంత్రాంగం పట్టుదలతో నాయకులను పిలిచి మందలించడంతో రాస్తారోకో విరమించుకోవాలని హెచ్చరించడం జరిగింది. చివరికి కేసులు పెట్టి లోపల వేస్తామని పోలీసులు ఉద్యమ నాయకులను హెచ్చరించారు. అయినా సరే ఉద్యమం కొనసాగిస్తామని రాష్ట్ర రోకో చేసి తీరుతామని రైతు నాయకులు పట్టుదలతో ముందుకు పోతుండటంతో శనివారం మధ్యాహ్నం 12.30గంటలకి రైతు ఉద్యమ నాయకుడు మిరియం శ్రీనివాసులను కరేడు పాత పంచాయతీ కార్యాలయం వద్ద అదుపులోకి తీసుకున్నారు. పలువురు రైతు నాయకులకు రాస్తారోకో విరమించుకోకపోతే పరిణామం తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. గత మూడు రోజుల నుండి ప్రకాశం, నెల్లూరు, కందుకూరు ప్రాంతాల నుండి పోలీసులను కరేడుకు తరలించారు. అయినా సరే మిరియం శ్రీనివాసరావు అరెస్టుతో ఆగ్రహం చెందిన రైతులు, మహిలలు, మత్స్యకారులు, ఇతర కూలీలు పట్టుదలతో రాస్తారోకో చేయటానికి మరింత పట్టుదలతో ముందుకు సాగారు. ప్రధానంగా మహిళలు రోడ్డుపైకి వచ్చి మా భూములు మా బతుకు దెరువు కాబట్టి మా బతుకు దెరువును పోగొట్టుకుని మేము భూములు ఇవ్వమని ఎన్ని ఆంక్షలు విధించిన ఈ రోజు రాస్తారోకో కొనసాగిస్తామని పట్టుదలతో ముందుకు కదిలారు. పోలీసు యంత్రాంగం ఊరు బయట ఉన్న కృష్ణుడు గుడి వద్ద రైతులు మహిళలు సమీకరించబడి అక్కడ నుండి నేరుగా ట్రాక్టర్లు, మోటారు బైకులు కాలి నడకన రాళ్లకట్ట దగ్గరకు రాగానే పోలీసులు భారీ కేడ్లతో అడ్డుకున్నారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న ఉలవపాడు తహశీల్దార్ శ్రీనివాసులు మహిళలకు సర్దిచెబుతుండగా కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ కూడా వచ్చి మహిళలకు మేము జులై 4వ తేదీ గ్రామ సభ నిర్వహిస్తున్నాం ఆ రోజు మీ



అభ్యంతరాలను తెలియజేయండి అని విజ్ఞప్తి చేసింది. దాంతో ఆగ్రహం చెందిన మహిళలు, రైతులు భూసేకరణ ఆపుతామని ప్రకటన చేసేంత వరకు మేము ఉద్యమాన్ని విరమించమని, రాస్తారోకో విరమించమని మహిళలు చెప్పారు. ఈ సందర్భంగా మహిళలు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది. అడ్డుగా ఉన్న భారీ కేడ్లను దాటుకుని మహిళలు, రైతులు ముందుకు సాగారు. అంతలోకి బీసీవై పార్టీ నాయకుడు రామచంద్రయాదవ్ వచ్చి వారితో కలిశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మహిళలతో మరో సారి చర్చించారు. మేము నోటీసులు జారీ చేసింది భూసేకరణ కోసం కాదు 4వ తేదీ గ్రామ సభ నిర్వహిస్తున్నాం ఆ గ్రామసభలో మీ అన్ని సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాము. కాబట్టి మీ ఉద్యమాన్ని విరమించుకోవాలని మరోసారి విన్నవించారు. అయినా మహిళలు భూసేకరణ నిలిపివేస్తేనే మేము ఉద్యమాన్ని ఆపుతామని లేదంటే ఎన్ని అడ్డంకులు వచ్చిన సరే ఉద్యమాన్ని కొనసాగిస్తాం రాస్తారోకో నిర్వహించి తీరుతామని చెప్పి మాట్లాడారు. అదే సమయంలో రామచంద్ర యాదవ్ కూడా మహిళలు మాట్లాడిన తర్వాత ప్రభుత్వ యంత్రాంగం మాకు హామీ ఇవ్వనందున పోలీసులతో మాకు పని లేదు మాకు ప్రభుత్వానికి మాత్రమే ఈ సమస్య ఉంది మేము రాస్తారోకో చేసి తీరుతామని చెప్పి ముందుకు సాగారు. వెంటనే ఆయన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన అక్కడకు చేరిన రైతులందరూ రామచంద్ర యాదవ్‌ను పోలీసు వలయం నుంచి బయటకు తీసుకొచ్చి ర్యాంపు వైపు తీసుకొచ్చారు. దాంతో పోలీసులు అనివార్యంగా తప్పుకోవడంతో రాస్తారోకో విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా మరలా సబ్ కలెక్టర్ భూసేకరణ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నాం అదే సందర్భంలో జులై4న భూసేకరణపై మేము గ్రామసభ నిర్వహిస్తాం ఆ సందర్భంగా రైతులు మీరుచెప్పే అన్ని విషయాలని నేను ప్రభుత్వానికి తెలియజేస్తాను అని చెప్పి హామీ ఇచ్చారు. దాంతో రాస్తారోకో విరమించారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం నాయకులు కే.నాంచార్లు, ఐఎఫ్‌టీయు నాయకులు ఆర్.మోహన్, సీపీఐఎంఎల్ నూట డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సిఎస్ సాగర్, మాజీ సర్పంచ్ కృష్ణారావు, సుబ్బారావు, బత్తుల రమణారెడ్డి, బొడ్డు కోటిరెడ్డి, తెడ్డు వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మణరావు, తెడ్డు శ్రీనివాసులురెడ్డి, వివిధ గ్రామాల కాపులు, పల్లికారులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా ప్రజా పంపిణీ వ్యవస్థ

## పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం



**వలేటివారిపాలెం, జూన్ 29, ప్రభాతవార్త** మండలంలో ప్రజాపంపిణీ వ్యవస్థ పనితీరు అధ్వానంగా ఉంది.పలువురు డీలర్లు పలు అక్రమాలకు పాల్పడు తున్నారు.నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నా రు.రేషన్‌బియ్యం పక్కదారి పడుతున్నాయి.అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.దీంతో ప్రజా పంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది.మండలంలో 21గ్రామపంచాయతీలు ఉన్నాయి.వీటి పరిధిలో 28 చౌకడిపోలు ఉన్నాయి.666అంత్యోదయ కార్డులు,12603వైట్ కార్డులు వెరసి 13269 కార్డులు ఉన్నాయి.దాదాపు 36టన్నుల బియ్యంను ప్రతినెలా ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది. ఇందులో అధికశాతం మంది బియ్యం దళారులకు అమ్ముతున్నారు.తద్వారా లక్షలాదిరూపాయలు చేతులు మారుతున్నాయి.పైగా కార్డుదారులుకు నిత్యావసర సరుకులు సకాలంలో అందడంలేదు .చౌకడిపోల వద్ద పడి గాపులు కాస్తున్నారు.ఉన్నతాధికారులు అశ్రద్ధ,స్దానికాధికారుల నిర్లక్ష్యం,డీలర్లు అక్రమాలు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నాయి.గతంలో కార్డుదారులకు ఇళ్లవద్దనే సరుకులు అందేయి.ఈ పద్దతికి ఇటీవలనే స్వస్తి చెప్పారు.చౌకధరల షాపుల వద్దనే సరుకులు పంపిణీచేయాలని ప్రభుత్వ ం ఉత్తర్వులు విడుదల చేసింది.ఇందులో వయోవృద్దులకు,వికలాంగులకు మాత్రం ప్రతినెలా 26వ తేది నుంచి 30తేదీ వరకు ఇళ్ల వద్దనే అందించాలి. మిగిలిన కార్డుదారులుకు షాపుల వద్ద 1 నుంచి15వ తేదీ వరకు అమ్మాలి.ధరల పట్టిక షాపు వద్ద ఏర్పాటుచేయాలని,నిర్ణీత ధరలకు నిర్ణీత సమయాల్లో సరుకులు అమ్మాలని ఆదేశించింది.పంపిణీలో అవకతవకలు నివారణకు నిత్యం తనిఖీలు చేయాలని సూచించింది.నిత్యావసర సరుకుల్లో బియ్యం,చక్కెర తప్ప మిగిలిన సరుకులు అందుబాటులో ఉండడం లేదు. చక్కెర అరకేజీ చక్కెర రూ.17లకి అమ్మాల్సి ఉండగా,రూ.20నుంచి 25లకు అమ్మతున్నారు. ఈ బియ్యంను అధికశాతం మంది కార్డుదారులు తీసుకోవడానికి నిరాకరిస్తుండడంతో డీలర్లే కేజి 1కి రూ.10 నుంచి రూ.12లుకు కొనుగోలు చేస్తున్నారు.తిరిగి వీటిని బ్లాక్‌లో అధికరేట్లుకు అమ్ముకుంటున్నారు.దివ్యాంగులకు వయోవృద్దులకు ఇళ్ల వద్దనే సరుకులు అందించాలి.దీంతో డీలర్లు డిపోలతో వారి ఇళ్లవద్దకు వెళ్లాల్సి రావడంతో, మిగిలిన కార్డుదారుల థంబ్‌ను సైతం వేయించుకొని డబ్బులు అక్కడే అందచేస్తున్నారు.దీంతో కార్డుదారులు షాపుల వద్దకు రాకుండానే అమ్మకాలు సాగిపోతున్నాయి.సరుకులు అవసరమై తీసుకునే వారికి మాత్రం షాపు ఎదుట ఇబ్బందులు తప్పడం లేదు. షాపుల ఎదుట సరుకుల ధరలు పట్టిక ఉండదు.తూకంలో మోసాలు చోటు చేసుకుంటున్నాయిని పలువురు ఆవేదన చెందుతున్నారు.సర్వర్ రాలేదంటూ కార్డుదారులు నిత్యం షాపులు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎదురవుతుంది.రాజకీయ అండదండలు దండిగా ఉన్నవారినే డీలర్లుగా నియమించడంతో పాపం..అధికారులు సైతం చూచీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

**పక్కదారి పడుతున్న బియ్యం:** ప్రధానంగా ప్రభుత ్వం పేదల ఆహారభద్రతలో బాగంగా బియ్యం పంపిణీచేస్తున్నప్పటికిని అవి పూర్తిస్దాయిలో పేదలకు అందడంలేదు.పలువురు కార్డుదారులే బియ్యం తీసుకోవడం లేదు.దీంతో ఇవిపక్కదారి పడుతున్నాయి. తద్వారా లక్షలాదిరూపాయలు చేతులు మారుతున్నాయి.డీలరు ఆధ్వర్యంలో దళారులు కేజి రూ.12లకు కొనుగోలు చేసి బ్లాక్‌లో అధికరేట్లుకే అమ్మడం ఆనవాయితీ అయింది.మిల్లర్లు ద్వారా రీపాలిష్‌చేసి,రీప్యాక్‌చేసి ఎల్లలు దాటిసున్నారు .అక్కడ బహిరంగమార్కెట్‌లో రూ.50నుంచి 70కి అమ్ముతూ లక్షలాదిరూపాయల ఆదాయం గడిస్తున్నారు.ఈ తతంగం అంతా సజావుగా సాగ డానికి దళారులు సైతం లక్షలాదిరూపాయలును మామూళ్లుగాచెల్లించాల్సి ఉంది.ఇందులో బాగంగానే వలేటివారిపాలెం,నలదలపూ రు,శింగమనేనిపల్లె, చెరొల్లపాలెం,నూకవరం,బడేవారిపాలెం,పోకూరు ,నూకవరం, అత్తంటి వారిపాలెం, అయ్యవారి పల్లె,శాఖవరం,కొండసముద్రం,కూనిపాలెం, అంకభూ పాలపురం,లింగపాలెం,అయ్యావారిపల్లె, పోలినేని చెరువు కలవళ్ల,అమ్మపాలెం తదితర గ్రా మాల్లో నిత్యం ఇదేతంతు జరుగుతుంది.అయితే పర్యవేక్షిం చాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్య వహరిస్తున్నారు.నిబంధనలు పాటిస్తేఅధికారపార్టీ పైరవీకారులు నుంచి ఎదురయ్యే ఇబ్బందులు తట్టు కోలేక తమకెందుకులే అని వదిలేస్తుండడం గమనార్హం.



## పంచాయతీ పాలనకు ప్రాధాన్యతనివ్వాలి - బొమ్మిరెడ్డి



**ఆత్మకూరు, జూన్ 29, ప్రభాత వార్త :** కూటమి ప్రభుత్వం రాజ్యాంగ చట్టాలను తుంగలో తొక్కి ఏకపక్షంగా వ్యవహరి స్తుందని, గాంధీజీ కలలు గన్న పంచాయతీ పాలనకు మంగళం పాడేలా వ్యవహరిసు_ందని వైసి పి పంచాయతీరాజ్ విభాగం ఆత్మకూరు నియోజకవర్గ అధ్య క్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం అందజేసే కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలోని వైసిపి కార్యాలయంలో పలువురు సర్పంచ్‌లు, నాయకులతో ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ఉపాది హామీ పథకం పనులు పంచాయతీ తీర్మానాలు లేకుండానే అవినీతిమయంగా జరుగుతున్నాయన్నారు. ఈ ఉపాది పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపించాలన్నారు. కూలీలకు సకాలంలో బిల్లులు చెలి ంచకపోవడంతో వారు అప్పుల పాలవుతున్నారని, ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘ నిధులు 1150కోట్లను దారి మళ్ళించారని, వెంటనే ఈనిధులను గ్రామాల అభివృద్ధికి పంచాయతీల్లో జమచేయాలన్నారు. ఆర్టికల్ 73,74 సవరణల మేరకు సర్పంచ్‌లకు ఉన్నతాధికారులను తిరిగి అమలు చేయాలని కోరారు. తల్లికి వందనం పథకాన్ని సర్పంచ్‌ల కుటుంబాలకు వర్తింపచేయాలన్నారు. లోకేష్ సిఎం కావాలని కలలు కంటున్నారని, రెడ్‌బుక్ రాజ్యాంగంతో అది నెరవేరుతుందా అని ప్రశ్నించారు. ప్రజలు ఇచ్చిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇచ్చిన హామీలను నెరవేరిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, లేకపోతే ప్రజా వ్యతిరేక పెల్లుబికి వారే తిరుగబడే రోజు మరింత దూరంలో లేదన్నారు. పంచాయతీ వ్యవహారాలపై జరుగుతున్న అవకతవకల గురించి సోమవారం పార్టీ నాయకులతో కలసి జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు సూరం ప్రసాద్‌రెడ్డి, బొలిగర్ల వెంకటేశ్వర్లు, మాలేపాటి సతీష్, పార్టీ నాయకులు, దాడి శ్రీనివాసులునాయుడు, బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, సుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికుల క్షత్రియ విద్యార్థుల ప్రతిభా పురస్కర ప్రధానోత్సవం




**నెల్లూరు సిటీ, జూన్ 29, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని ములాపేట శివాలయం సెంటర్లో శ్రీ వీరశైవ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలువురు 2025 సంవ త్సర ంలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన మంచి మారు ్కలు సాధించిన అగ్నికుల క్షత్రియులు విద్యా ర్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసారు. విద్యతోనే సమా జంలో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చునని ప్రతి ఒక్కరు కష్టపడి చదువుకోవాలని పేర్కొన్నారు.

## విద్యార్థులకు హిందీ సర్టిఫికేట్లు అందచేత



**కావలిరూరల్, జూన్29 ప్రభాతవార్త :** ఇటీవల సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో చదువు కుంటున్న విద్యార్థులు హిందీ ప్రాథమిక, మా ధ్యమిక, రాష్ట్రప్రావేశిక పరీక్షలు రాయడం జరి గింది. ఉత్తీర్ణులైన విద్యార్థులు ఆదివారం కావ లి పట్టణం తుఫాన్‌నగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సర్టిఫికెట్లను సంస్థ సీనియర్ సభ్యులు ఎంవియన్ ప్రసాదరావు, షేక్.ఖాద ్ర్‌బాష, ఉపాధ్యాయురాలు జి.కళ్యాణిలు పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా షేక్.ఖాదర్‌బాష మాట్లాడారు. సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో చదువుకు ంటున్న విద్యార్థులు హిందీపరీక్షలు రాసేందుకు పరీక్ష ఫీజు కట్టిన దాతలు జి.కళ్యాణికి బుక్స్ వితరణ చేసిన ఎంవియన్ ప్రసాదరావుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నామని తెలిపారు. అనంతరం ఎంవియన్ ప్రసాదరావు, జి.కళ్యాణిలు మాట్లాడారు. తర్వాత బ్యాచ్‌కు కూడా తమయొక్క సహాయ, సహకారాలు అందచేస్తామని తెలిపారు. విద్యార్థులకు టీచర్లను పెట్టి శిక్షణను ఇస్తున్న సంస్థ వ్యవస్థాప అధ్యక్షుడు గంగపట్నం సురేంద్రను, టీచర్ల జీతాలకు సహాయం అందచేస్తున్న సంస్థ సభ్యులను అభినందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జి.కళ్యాణిని సంస్థ ద్వారా ఘనంగా సత్కరించడం జరిగింది.

## ప్రపంచంలో అవసరమైంది, విలువైంది ఆరోగ్యం మాత్రమే




**నెల్లూరు, జూన్ 29, ప్రభాతవార్త-వైద్యం :** ఈ ప్రపంచంలో మానవునికి అవసరమైంది, విలువైనది ఆరోగ్యం మాత్రమేనని నెల్లూరు జీజీహెచ్ అసిస్టెంట్ సివిల్ సర్జన్ డాక్టర్ ఎంబేటి శ్రీకాంత్ అన్నారు. ఆదివారం స్థానిక డైకస్ రోడ్ సెంటర్‌లోని వియాని హోమ్ నందు మాన్యువల్ హెల్త్ క్యాంపు జరిగింది. ఈ మెగా మెడికల్ క్యాంపులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని సంస్కరణలు చేసినా పేదలకు, అనాథలకు పూర్తి స్థాయిలో వైద్యం అందడం లేదన్నారు. విద్య, వైద్యం అందరికి అవసరం అన్నారు. అందులో భాగంగా ఈ రోజు వైద్య శిబిరం ఏర్పాటు చేశామని చెప్పారు. వియాని హోమ్ సిస్టర్స్ రమా, రూబియా మాట్లాడుతూ ఈ క్యాంపు నందు 500 మంది విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, బంధువులకు నెల్లూరులోని ప్రముఖ వైద్యశాలలు, రవి చిన్న పిల్లల హాస్పిటల్, శ్రీ సాయి చేతన్ హాస్పిటల్, మెడికవర్ హాస్పిటల్, రామ్స్ డెంటల్ వరల్డ్ అండ్ కిడ్స్ సంయుక్త ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. పీఎంపీ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ విద్య, వైద్యం వ్యాపారం కావడంతో పేదలు, నిర్భాగ్యులు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారని పేదలకు అందుకోసం స్వచ్ఛంద సంస్థల ద్వారా కూడా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్వచ్ఛందసంస్థల ద్వారా, వైద్యం అందుబాటులో లేని చోట ప్రభుత్వం మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి పేదలను ఆదుకోవాలన్నారు. ఈ శిబిరం నందు అన్ని రకాల సాధారణ వ్యాధులు, గైనకాలజీ, డెంటల్ చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. స్టూడెంట్స్‌కి బ్లడ్ గ్రూపు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాల్యాద్రి, డాక్టర్ ఏ.ఝాన్సీ రెడ్డి, డాక్టర్ సోనియా, డాక్టర్ నౌషీన్, పీహెచ్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, రూడ్స్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ షేక్ రసూల్, జయ పాల్గొన్నారు.

## హెల్మెట్ ధారణ తప్పనిసరి



**బిట్రగుంట జూన్ 29 ప్రభాతవార్త:** సమాజంలో ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తద్వారా రక్షణ పొందాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం .మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికారిక సంస్థ ఆదేశాల మేరకు మోటారు వాహనాల చట్టం హెల్మెట్ దారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా మాలకొండ రెడ్డి మాట్లాడుతూ హెల్మెట్లు ద్విచక్ర వాహనాలు హెల్మెట్ వాడకుండా వాహనాలు నడిపితే వారికి అపరాధ రుసుము కూడా వేస్తారు. కాబట్టి ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని ద్విచక్ర వాహన చోదకులు ఈ చట్టాన్ని గౌరవించి హెల్మెట్ ధారణ తప్పనిసరిగా వినియోగించి తాను రక్షణ పొంది కుటుంబానికి అండగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపినారు ప్రయాణంలో ప్రమాదాలు నుండి రక్షణ పొందాలి అంటే తప్పనిసరిగా హెల్మెట్ దారణ కచ్చితంగా అమలు జరపాలని ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

## గురు పూర్ణిమ ఉత్సవాలకు ప్రత్యేక ఆహ్వానం



**కోవూరు, జూన్ 29 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో జులై నెల 4వ తేది నుంచి 10వ తేది వరకు గురుపూర్ణిమ ఉత్స వాలు జరగనున్నాయి. ఈ గురుపూర్ణిమ ఉత్స వాల్లో ప్రతి సంవత్స రం సుమారు 4 వేల మందికి పైగా అన్నప్రసాద ఉభయకర్తగా మన్నెమాల రవిచంద్రారెడ్డి, జ్యోతిర్మయి దంపతులు వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ చైర్‌పర్స న్ పచ్చిపాల సుజాతమ్మ, ఫౌండర్ ధర్మకర్త పచ్చిపాల గోపాల్‌రెడ్డి సూచనలతో ఆదివారం సాయిబాబా మందిరం శాశ్వత ధర్మకర్త పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి.. మన్నెమాల రవిచంద్రారెడ్డి ఇంటికి వెళ్లి వారికి ఆహ్వాన పత్రిక ఇచ్చి శాలువా, పుష్పమాలతో ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి, చంద్రశేఖర్ స్వామిలు ఉన్నారు.

## శరవేగంగా పెట్రోల్ బంక్ నిర్మాణ పనులు



**కోవూరు, జూన్ 29 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీలో పడుగుపాడు సహకార సొసైటీ ఆధ్వర్యంలో నిర్మాణం చేపడుతున్న పెట్రోల్ బంక్ పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి. సొసైటీకి సంబంధించిన స్థలంలోనే ఈ నిర్మాణ పనులను శరవేగంగా జరిగేలా సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. త్వరలోనే ఈ పెట్రోల్ బంక్‌ను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించేలా తగు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప కూడా తరచుగా ఈ పెట్రోల్ బంక్ నిర్మాణ పనులను పరిశీలించి కాంట్రాక్టర్‌కు తగు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ప్రస్తుతం ఈ పెట్రోల్ బంక్ నిర్మాణ పనులు పూర్తయ్యే దశకు చేరుకున్నాయి. ఈ పెట్రోల్ బంక్‌ను ప్రారంభిస్తే చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

## ఉత్సాహంగా సాగుతున్న ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమం





**కోవూరు, జూన్ 29 ప్రభాతవార్త :** కోవూరు మండలం లేగుంటపాడులోని గ్రామ సచివాలయ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతులు సహకార ఆర్థిక సంస్థ సహకారంతో మహిళలకు నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగుతుంది. గత 40 రోజులుగా ఇనమడుగు, లేగుంటపాడు, వేగూరు, మోడేగుంట గ్రామాలకు చెందిన 60 మంది మహిళలు ఈ ఉచిత కుట్టు శిక్షణా శిబిరానికి వచ్చి శిక్షకుల పర్యవేక్షణలో కుట్టుకు సంబంధించి పలు విషయాలను పూర్తిగా అవగాహన చేసుకుని ప్రస్తుతం వారే సొంతంగా దుస్తులు కుట్టే స్థితికి చేరుకున్నారు. పెఆన్న డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ పోలంరెడ్డి వేణుగోపాల్‌రెడ్డిలు ఈ శిక్షణా శిబిరంలో పాల్గొన్న మహిళలకు ప్రత్యేక సూచనలు అందిస్తూ ఈ కార్యక్రమం విజయవంతంగా సాగేలా తమవంతు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోనే ప్రథమంగా ఈ శిక్షణా శిబిరాన్ని ఈ ప్రాంతంలో పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌లు ప్రత్యేకంగా వచ్చి ఈ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. జులై 10వ తేదితో తొలి బ్యాచ్ శిక్షణా కార్యక్రమం పూర్తి కానుంది. శిక్షణాను విజయవంతంగా పూర్తి చేసుకున్న ప్రతి మహిళకు కుట్టు మిషన్ కూడా అందించేలా చర్యలు తీసుకోవడంతో మహిళల్లో సంతోషం వెల్లివిరుస్తుంది.

## బిసిసెల్ మండల అధ్యక్షుడిగా గుర్రం



**మర్రిపాడు, జూన్ 29, పభాతవార్త :** మండల పరిధిలోని ఇర్లపాడుగ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు గుర్రం నాగేశ్వరరావ్ యాదవ్ రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో మర్రిపాడు మండల బిసి సెల్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. గుర్రం నాగేశ్వరరావ్ యాదవ్‌కు బిసి సెల్ అధ్యక్షుడిగా పదవి ఇవ్వడంపై మండల బిసి వర్గీయులు , టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా నాగేశ్వరరావ్ యాదవ్ మాటాల్డఉతూ తనకు ఇచ్చిన మండల బిసిసెల్ పదవికి తనవంతు సహాయ సహకరాలు అందించి న్యాయం చేస్తామన్నారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాటలను వమ్ము చేయకుండా టిడిపి కి వన్నె తెచ్చేలా నిరంతరం కృషి చేస్తానన్నారు. మండలంలో పూర్వవైభవం తెచ్చేందుకు తన శాయశక్తులా పనిచేస్తానన్నారు.

## ప్రారంభమైన శ్రీ కలిగిరమ్మ తిరుణాళ్లు.



**కలిగిరి, జూన్ 29, ప్రభాతవార్త :** కలిగిరిలో వెలసి వేనోళ్ల ప్రజలచేత కీర్తించబడుతున్న శ్రీ కలిగిరమ్మ తల్లి తిరుణాళ్లు ఆదివారంఅత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభ మైనాయి.కలిగిరి గ్రామదేవతగా విలాసిల్లుతున్న కలిగిరమ్మ తిరుణాళ్లు 5రోజులు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. ఇందులోబాగంగా ఆదివారం అమ్మవారి నిలుపు, సుడిమాను కొట్టుట, ప్రత్యేక పూజలు, అనంతరం సుడిమాను నిలిపే కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగాయి. అనంతరం గుడి ప్రాంగణంలో కోలాట కార్యక్రమం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కులపెద్దల, ఆలయ పెద్దల సమక్షంలో తిరుణాళ్లు వైభవంగా జరుగుతు న్నాయి. ఎంతో మహిమలు గల తల్లి తిరుణాళ్లు చూసేందుకు బక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.

## బుద్ధవిహార్ నందు ధమ్మ ప్రవచన, ప్రబోధ కార్యక్రమం



**కావలిరూరల్, జూన్ 29, ప్రభాతవార్త :** కావలి అంబేద్కర్‌నగర్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బుద్ధవిహార్‌నందు ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు బౌద్ధాచార్యులు, సంఘజ్యోతి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. బుద్ధ, ధమ్మ మరియు సంఘవందన స్వీకరణ అంనంతరం ధమ్మ ప్రవచన ప్రబోధ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బౌద్ధాచార్యులు సంఘజ్యోతి మొదటిగా బౌద్ధసూత్రం పఠనం, అనంతరం ధమ్మ ప్రవచనం ఒకటవ అధ్యాయం ఒకటవ భాగం 7వ అంశంలోని సిద్ధార్థుని బాల్యలక్షణములు ప్రభోదించడం జరిగింది. అనంతరం జనపదం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విహార్ ఉపాసక, ఉపాసికులకు న్యూటిషన్ అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘప్రవచనాన్ని పూజల జయప్రకాష్ ప్రబోధించారు. ఈ కార్యక్రమంలో ఉపాసిక, ఉపాసకులు సిహెచ్ వంశీబోధి, ధన్యసి మదన్‌బోధి, పూజల మమత, కావలి జీవన్‌బోది, మరిపూడి మాచర్ల మరియు బుద్ధవిహార్ బాధ్యులు పాల్గొన్నారు.

## యూటర్న్ అనుకూలంగా ఏర్పాటు చేయాలని వినతి



**వింజమూరు, జూన్ 29, ప్రభాతవార్త :** వింజమూరులో ప్రస్తుతం జరుగుతున్న నేషనల్ హైవే నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నారు. ఈ క్రమంలో యూటర్న్ ఏర్పాటులో ప్రజలకు అసౌకర్యంగా లేకుండా అనుకూలంగా ఏర్పాటు చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం పెట్రోల్ బంకు దగ్గర నుండి బంగ్లా సెంటర్ వరకు ఎలాంటి యూటర్న్ ఇవ్వకపోవడంతో సమీపంలోని కాలనీ వాసులకు వాహనదారులు ఇబ్బందులు పడాల్సి న పరిస్థితి ఏర్పడుతుంది. పెట్రోల్ బంకు నుండి స్థానిక నేతాజీ పాఠశాలకు వెళ్లే మార్గం దగ్గర యూటర్న్ ఇచ్చినట్లయితే అందరికి అనుకూలంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. లేనట్లయితే ఎక్కువ దూరం తిరిగి రావాల్సి న పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. గుత్తేదారులు చెప్పిన విధంగా నిర్మాణం చేస్తున్నట్లు రోడ్డు నిర్మాణ సిబ్బంది తెలియజేయడంతో ప్రయాణికులు ఇబ్బందికరంగా ఆలోచిస్తున్నారు. కావున ఓడ్డు నిర్మాణ కాంట్రాక్ట్ దారులు ప్రజల యొక్క సౌకర్యాన్ని పరిశీలించి యూటర్న్ దూరాన్ని తగ్గించి సౌకర్యవంతం చేయగలరని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉదయగిరిలో విద్యార్థిని ఢీకొట్టిన బైకు



**ఉదయగిరి, జూన్ 29, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో మార్కెట్ సమీపంలోని పోలేరమ్మ చెట్టు వద్ద మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలకు చెందిన విద్యార్థినీ వెనుక నుంచి వచ్చిన బైకు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆ విద్యార్థి తల వెనుక భాగంలో గాయం కావడంతో తీవ్ర రక్తస్రావమైంది. వెంటనే ఉదయగిరి ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో బైక్ నడిపిన యువకుడు సైతం గాయపడ్డాడు. సమాచారం అందుకున్న ఎస్సై ఇంద్రసేనారెడ్డి ప్రమాదాలకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

## లింగం గుంట గిరిజన కాలనీవాసుల స్మశాన సమస్య కూటమితో నెరవేరబోతుంది.



**వెంకటాచలం జూన్ 29 ప్రభావతవార్త:** సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు సర్వేపల్లి నియోజకవర్గం లోని సర్వేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి గిరిజన కాలనీ వాసుల కల నెరవేర్చబోతున్నాము.గత ఐదేళ్లు వైసిపి పాలనలో ఎన్నోసార్లు సర్వేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో లింగం గుంట గిరిజనులకి స్మశాన సమస్యను పరిష్కరించండి అని మండల కార్యాలయా లో వినతి పత్రాలు ఇచ్చాం కానీ ఏనాడు కూడా వాళ్ళ సమస్యనీ పరిష్కరించే దానికి ప్రయత్నం జరగలేదు. ఈ విషయాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లి పూర్తిస్థాయిలో పరిష్కరిస్తాం.కూటమి ప్రభుత్వం పేదల కోసం పేదల సమస్యలను పరిష్కరించడం కోసం నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండి సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ కార్యక్రమంలో పినిశెట్టి మహేష్, సందూరి శ్రీహరి, పొట్లూరు సుబ్రహ్మణ్యం, స్థానిక వాసులు పాల్గొన్నారు.

## జింకలను వేటాడే ముఠా అరెస్ట్

**వెంకటాచలం, జూన్ 29, ప్రభాతవార్త:** గత కొంతకాలంగా గుట్టుచప్పుడుగా ఎవరికి తెలియకుండా అర్ధరాత్రి జామాయిల్ తోటకు విద్యుత్ తీగలు పెట్టి జింకలను వేటాడుతున్న ముఠాను ఎట్టకేలకు విద్యుత్ శాఖ అధికారులు పట్టుకొని పోలీసులకు అప్పజెప్పిన సంఘటన శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. వివరాలు మండల పరిధిలోని తాటిపర్తి పాలెంకు చెందిన బత్తల సీనయ్య, తిక్కవరపాడుకు చెందిన దొడ్డక నాగరాజు, ముత్తుకూరు బీసీ కాలనీకి చెందిన మరొక వ్యక్తి ముగ్గురు వ్యక్తులు కలిసి గత కొంతకాలంగా జింకలు ఎక్కువగా సంచరించే ప్రదేశాలను ఎంచుకొని ఎవరికి తెలియకుండా ముగ్గురు వ్యక్తులు జామాయిల్ తోట చుట్టూ కరెంటు తీగలు తగిలించి జింకలు వచ్చే సమయం చూసి కరెంటు ఉన్న ప్రదేశముకు జింకలను చెదరుకొట్టే వారు. దీంతో జింకలు కరెంట్ షాక్ తగిలి మృతి చెందడంతో వెంటనే అర్ధరాత్రి ఎవరికి తెలియకుండా మృతి చెందిన జింకలను వేరే ప్రాంతానికి తరలించి మాంసం విక్రయిస్తున్నారు ఈ తంతు గత కొంత కాలంగా గుప్పుచప్పుడుగా జరుగుతుంది దీనిపై పోలీసులు అటివి శాఖా అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టే మరిన్ని విషయాలు రాబట్టునున్నారు ఇపట్టికైనా అటివి శాఖా అధికారులు జింకలను వేటాడే వేటగాల్ల పై ప్రత్యేక శ్రద్ద వహించి జింకలను కాపాడాలన్నారు.

## మొహరం వేడుకలకు పుట్టాను ఆహ్వానించిన మైనార్టీనాయకులు



**బుచ్చి జూన్ 29 ప్రభాతవార్త** ఖాజనగర్‌లో జరిగే మొహరం వేడుకలకు మైనార్టీనాయకులు జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమ ణ్యం నాయుడ్ని ఆహ్వానించారు. జు లై 6 వతేది గుండ మహో త్సవం ఉంటుందని వారు తెలి పారు. మొహరం వేడుకలకు తప్పకుండా హాజరు కావాలని వారు ఆహ్వానిం చారు. మైనార్టీనాయకులు అక్తర్,చిన్నల్లాబక్షు, పలువురు మైనార్టీనాయకులు పాల్గోన్నారు.

## తల్లికి వందనంపై చంద్రబాబుకు ధన్యవాదాలు



**బుచ్చి జూన్ 29 ప్రభాతవార్త** అర్హులైన విద్యార్దులందరికి తల్లికి వందనం వేసినందుకు రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడికి, విద్యాశాకా మంత్రి నారాలోకేష్‌కి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్ర శాంతిరెడ్డికి ప్రవేటు పాఠశాలల అసోసియేషన్ ధన్యవాదాలు తెలిపారు. శ్రీగోపాలకృష్ణయ్య పాఠశాలలో జరిగిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్లు అందరు తమ పాఠశాలలో అర్హులైన విద్యా ర్దులందరికి తల్లికి వందనం వర్తింప చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రవేటు పాఠశాలల సమస్యలు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో అప్‌స్మా బుచ్చి అద్యక్షులు అయుబ్‌ఖాన్, జిల్లా నాయకులు నేలనూతల శ్రీదర్,రామసుబ్బారెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, మున్నా,రవి శ్రీనివాస్,కృష్ణారెడ్డి, సుజాన, తదితరులు పాల్గోన్నారు.

## వెంకట్రావుపల్లి పాఠశాలను పరిశీలించిన విద్యాశాఖ జాయింట్ డైరక్టర్ మువ్వా రామలింగం

- పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న మన్నేటి వెంకటరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన మువ్వ రామలింగం
- ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు- మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి



**ఉదయగిరి, జూన్ 29, ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయా లని మువ్వా రామలింగం అన్నారు. ఉదయగిరి మండలం వెంకట్రావు పల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్న త పాఠశాలగా మార్చడంతో ఆ పాఠశాలను విద్యాశాఖ జాయింట్ డైరక్టర్ మువ్వా రామలింగం పరిశీ లించా రు. ప్రాథమికోన్నత పాఠశాల నుండి ఉన్నత పాఠశాలగా మార్చడంతో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు పాఠశాలను పరిశీలించడం జరిగిందని మువ్వా రామలింగం తెలిపారు. పాఠశాల పరిసరాలను పరిశీలించడం జరిగిందని తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత పాఠశాల అభివృద్ధికి కూడా కృషి చేయాలని మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డిని ఆయన కోరారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఏపీసీ వెంకట సుబ్బయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంకాలమ్మ సన్నిదిలో సిపి రాజశేఖర్‌బాబు దంపతులు

### పూర్ణకుంభంతో స్వాగతం పలికిని అర్చకులు



**వరికుంటపాడు, జూన్ 29, ప్రభాతవార్త** మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో షుమారు పదికోట్ల రూపా యలతో నిర్మిం చిన శ్రీఅంకాలమ్మ దేవస్థానంలో జరుగు తున్న తిరునాళ్ళకు ముఖ్యఅతిదిగ విజ యవాడ సిటి పోలీస్‌కమీషనర్ రాజశేఖం బాబు దంపతులు ముఖ్యఅతిదిగ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సిపి రాజశేఖర్‌బాబు దంపతులకు గ్రామంలోని ప్రజలు పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు.అనంతరం ఆలయం వద్దకు చేరుకున్న సిపి రాజశేఖర్‌బాబు దంపతులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలోని అమ్మవారిని దర్శించు కొని గోత్ర నామాలతో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఆలయ విశిష్టతను అమ్మవారి మహిమలనుగూర్చి గ్రామపెద్దలు పూజారులు సిపి దంపతులకు వివరించారు. గ్రామపెద్దలతో పాటు ఆలయకమిటి నిర్వాహకులు జటప్పటి సభ్యులు కమీషనర్ దంపతులను శాలువ,పూలమాలలతో ఘ నంగా సాన్మానించారు.ఉత్సవాలలో భాగంగ తొలిరోజు నిలువు ఘద్దపు కడవమహోత్సవంతో పూజా కార్య క్రమాలు ప్రారంభంకాగ రాత్రికి దేవర నివాసంనుంచి పసుపు,కుంకుమ సీర,సారె కావిట్లు గుడివద్దకు సాప్ర దాయ పద్దతిలో మేళతాళాల బాణా సంచా మోతలనడుమ తీసుకొచ్చారు.అనంరతంసింహ వాహనంపై అంకా లమ్మతల్లి ప్రత్యేక పుష్పాలం కర ణతో అంగరంగ వైభవంగ గ్రామోత్సవాన్ని నిర్వహించారు.ఆలయాన్ని విద్యుత్‌దీపాలు,పుష్పాలతో ప్రత్యేకంగ అలంకరించారు.ఎంతో విశిష్టతకలిగిన అంకాలమ్మతల్లి తిరునాళ్ళకు దేశ,విదేశాలలో స్థిరపడిన గ్రామస్తులు తరలిరావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



## దోబీ ఘాట్ నిర్మించారు.. రూ. 5 లక్షలు నీళ్లలో పడేశారు

- నేటికీ ఉపయోగపడని కోవూరు దోబీ ఘాట్





**కోవూరు, జూన్29 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని రజకు లకు దుస్తులను పరిశుభ్రంగా చేసేందుకు గత ప్రభుత్వంలో రూ. 5 లక్షలు వ్యయం చేసి నాగలకట్ట సమీపంలో దోబీ ఘాట్ నిర్మించారు. ఈ దోబీ ఘాట్ నిర్మిస్తే తమ కష్టాలు తీరుతాయని రజకులు భావించినా అవి నేటికీ వారికి అందుబాటులోకి రాల కున్నాయి. ఫలితంగా నానా అవస్థలు పడుతూ రజకులు దుస్తులను ఉతుక్కో వాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ దుస్థితి ఎక్కడో మారుమూల ప్రాంతంలో కాదు.. నియోజకవర్గంకు మండల కేంద్రమైన కోవూరులోని నాగలకట్టలో చోటు చేసు కుంది. గతంలో రూ. 5 లక్షల వ్యయంతో నాగలకట్ట ప్రాంతంలో దోబీ ఘాట్ నిర్మిం చాలని సంబంధిత పంచాయతీ శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు చేపట్టారు. ఈ చేపట్టిన పనులు అసంపూర్తి దశలో ఉండడంతో అవి ఉప యోగపడలేకున్నాయి. ఈ దోబీ ఘాట్ నిర్మించిన ఇనుము పైపులు కూడా గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకు పో యారు. దీనికి తోడు ఈ దోబీ ఘాట్‌కు సంబంధించి ఒక గది ఏర్పాటు చేసి అం దులో యంత్ర పరికరాలు ఏర్పాటు చేసి నా ఈ గది తలుపు పగలకొట్టి ఆ యంత్ర పరికరాన్ని కూడా అపహరించుకు పోయారు. దీంతో ఎంతో సదుద్దేశంతో లక్షలాది రూపాయలు వ్యయం చేసి ఈ దోబీ ఘాట్ నిర్మాణం చేపట్టినా నేటికీ అది వారికి ఉపయోగపడుతున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించిన ఈ దోబీ ఘాట్ పనులు పూర్తి చేసి రజకులకు ఉపయోగపడేలా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.







## దళితుల ఆర్థిక అభివృద్ధిని అడ్డుకోవడం దారుణం ఆర్ పి ఐ.

- 9 కోట్లు 50లక్షలతో కొనుగోలు చేసిన వాహనాలు
- ఈ నష్టం పై సంబంధించిన అధికారులే బాధ్యత వహించాలని డిమాండ్



**నెల్లూరు కార్పొరేషన్,జూన్ 29 ప్రభాతవార్త:** దళితుల ఆర్థిక అభివృద్ధిని అడ్డుకొని 9 కోట్ల 50 లక్షల ప్రభుత్వ ధనాన్ని నాశనం చేశారని ఆర్ పి ఐ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఎస్ కె. మాబు ఆరోపిం చారు. ఆదివారం బుజబుజ నెల్లూరు ప్రాంతంలోని తుప్పు పట్టి పాడైన వాహనాల దగ్గర ఆర్ పి ఐ పార్టీ నాయకులు ఆ వాహనాలను పరిశీలించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎస్ కె. మాబు మాట్లాడుతూ 2018 సంవత్సరం ఆఖరి నెలలో ఎన్ఎస్ఎఫ్డిసి కేంద్ర ప్రభుత్వం నిరుపేద దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాతారనే ఉద్దేశంతో సబ్సిడీ లోన్లు కింద వాహనాలు కేటాయించి లబ్ధిదారులకు పంపిణీ చేయమంటే ఎన్నికల కోడ్ వచ్చినందున నిలిపివేశారన్నారు. ఎన్నికలు పూర్తి అయిన తర్వాత కూడా లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా ఆ వాహనాలు దేనికి పనికి రాకుండా చేసి దళితుల ఆర్థిక అభివృద్ధి అడ్డుకున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు 9 కోట్ల 50 లక్షల వాహనాలు అలా దేనికి పనికి రాకుండా చేసిన సంబంధిత అధికారులను , ప్రజాప్రతినిధులను కఠినంగా శిక్షించాలని ఆర్ పి ఐ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఎక్కడ చూసినా దళితులు ముస్లింలు బహుజనులు ఆర్థిక అభివృద్ధిని అడ్డుకోవడమే ఆన వాయితీగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీ లోన్లు ఇస్తుంటే అధికా రులకు ప్రజాప్రతినిధులు వాళ్ళ ఆస్తుల్లో ఏదో ఇస్తున్నట్టు ఫీల్ అయిపోతున్నారని విమర్శించారు.ఈ తుప్పు పట్టిన పోక్ లేన్లు ట్రాక్టర్లు ఆటోలను వాహనాలు ఏదో విధంగా రీ మోడలింగ్ చేయించి 2018 , 19 సంవ త్సరంలో ఎంపిక చేసిన లబ్ధిదారులైన నిరుపేదలైనటువంటి దళితులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బత్తల మధుసూదన్.దుంపల సుబ్బారావు.ఆరికొండ సురేష్.ముసలి జయరాజ్ తూపిలి వంశీకృష్ణ.వల్లపు ధనుంజయ.వజ సుధాకర్.కంచి అశోక్.ప్రశాంత్.కల్లు అనిల్. శ్రీధర్. ఎస్.కె బాబు. అర్షద్. నంబూరు గణేష్. తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

**మనుబోలు జూన్ 29 ప్రభాతవార్త** మనుబోలు మండలం వీరంపల్లి క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారు జామున పొట్టు ట్రాక్టర్‌ను లారీ ఢీకొనడంతో ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులకు కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. నెల్లూరు నుండి నాయుడు పేటకు పొట్టు లోడుతో వెళ్ళి దానిని అన్ లోడ్ చేసి తిరుగు ప్రయాణంలో మనుబోలు లోని వీరంపల్లి క్రాస్ రోడ్డు వద్ద నెల్లూరు వైపు వెళుతున్న లారీ ట్రాక్టర్‌ను ఢీకొనడంతో ట్రాక్టర్ డ్రైవర్ శ్రీనివాసులు ( 53) రోడ్డుమీద పడడంతో లారీ అతినైె వెళ్ళి నుజ్జు నుజ్జు అయి అక్కడిక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ శివరాకేష్ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## టిడిపి కావలి పట్టణ, రూరల్ అధ్యక్షులుగా గుత్తికొండ, ఆవుల



కావలిరూరల్, జూన్29 ప్రభాతవార్త తెలుగుదేశంపార్టీ కావలి పట్టణ, కావలి రూరల్ మండల అధ్యక్షులుగా గుత్తికొండ కిషోర్ బాబు, ఆవుల రామకృష్ణలు రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది. ఈ సందర్భంగా కావలి పట్టణ, మండ లంలోని పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, వారి అభి మానులు హర్షం వ్యక్తం చేశారు. వీరి ఆధ్వర్యంలో గత ఎన్ని కల్లో ఎప్పుడూ లేని విధంగా కావలి పట్టణ మరియు రూరల్ మండలంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి అత్యధిక మెజారిటీని వీరి ఆధ్వర్యంలో సాధించడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే దగుమాటికి కావలి నియోజకవర్గంలో ముప్పైఒక్కవేల మెజారిటీ రావడం జరిగింది. వీరి కృషి ఫలితంగా రెండవసారికూడా ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి వీరిని ఎంపికచేయడంపట్ల పలువురు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీనియర్ సహాయకుల నుండి డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతి

**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 29, ప్రభాతవార్త** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేస్తున్న ముగ్గురు సీనియర్ సహాయకులుకు డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతి లభించింది వారిలో సయ్యద్ ఖలీల్ అహ్మద్ సీనియర్ సహాయకులు మండల ప్రజా పరిషత్ సీతారామపురం, జి అమర్ సీనియర్ సహాయకులు మండల ప్రజా పరిషత్ కొడవలూరు, టి రామకృష్ణ సీనియర్ సహాయకులు మండల ప్రజా పరిషత్ వెంకటాచలం పై ముగ్గురికి డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతికి సహకరించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు గౌరవనీయులు పవన్ కళ్యాణ్‌కి పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజకి ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్టీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అయిన లక్కాకుల పెంచలయ్య వి దేవ ప్రసన్నకుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు

## ప్రజాసంక్షేమ పథకాలను ప్రజలవద్దకు తీసుకువెళ్లాలి



**కావలిరూరల్, జూన్29 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలవద్దకు చేర్చాలని కావలి, ముసునూరు దివ్యాంగులకాలనీ అధ్యక్షులు, టిడిపి విభిన్న ప్రతి భావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మండవ వెంకటరావు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆదివారం ఆయన మా ట్లాడారు. ప్రజల వద్దకు చేర్చాల్సిన ప్రజాసంక్షేమ పథకాలు లబ్దిదారులవద్దకు చేరకుండా మధ్యలోనే నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. క్రిందిస్థాయి అధికారులు గాని, క్రిదిస్థాయి నాయకులుగాని ఈ పథకాలను లబ్దిదారులకు చేర్చడంలో నిర్లక్ష్యంగా ఉంటూ వెనుకబడిఉన్నారని తెలిపారు. రేషన్ సరుకులను వృద్ధులకు, వికలాంగులకు ఇంటివద్దకు వెళ్లి ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా ఇంతవరకు వారి వద్దకు రేషన్‌సరుకులు చేరలేదని తెలియచేశారు. మండల తహశీల్దార్లు కాని, సివిల్ సప్లై అధికారులు కాని, రేషన్‌డీలర్లుకాని, సచివాలయాల వెల్‌ఫేర్ అది కారులు పట్టించుకోవడంలేదని తెలియచేశారు. చాలా చోట్ల దివ్యాంగులకు, వృద్ధులకు రేషన్ సరుకులు అందక ఎంతో ఇబ్బందులు పడుతున్నారని తెలియచేశారు. కావలి మండలంలోని పలు గ్రామాల లో నివసిస్తున్న దివ్యాంగులకు, వృద్ధులకు రేషన్ సరుకులు చేరలేదన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు సరిగా అమ లుకావడంలేదు అనే దానికి ఇది ఒక నిదర్శనమన్నారు. ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రతి నిధులైన ఎమ్మె ల్యే,ఆర్డీఓ, తహశీల్దార్లు కలుగచేసుకుని తక్షణమే పరిశీలించి సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చి రేషన్ సరుకులు దివ్యాంగులకు, వృద్ధులకు అందే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

## ఎమ్మెల్యే మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేశారు

### మున్సిపాల్టీ వారు బిల్డింగ్ రెడ్డి చేయండి సార్



**బుచ్చి జూన్ 29 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని కోనేటిమిట్టన కోదండరామ స్వామి దేవస్థానం ఎదు రుగా ఉన్న నగర పంచాయితీ బిల్డింగ్‌లో విపిఆర్ పౌండేషన్ వారు వాటర్ ప్లాంట్ మంజూరు చేశారు. కాని నగర పంచాయితీ వారు బిల్డింగ్ బాగు చేసి స్వాధీనం చేస్తే వాటర్ ప్లాంట్ ఏర్పాటు అవుతుందని ఆప్రాంత ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు కోదండరామస్వామి దేవస్థానం వద్ద వాటర్ ప్లాంట్ ఏర్పాటు అయితే సుమారు 3 వేల మంది జనాభాకి మినరల్ వాటర్ దొరుకుతుంది. అలాగే కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల సమయంలో, ఆలయం వద్ద వచ్చే భక్తులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. నగర పాలక పంచాయితీ చైర్‌పర్సన్ , కమీషనర్ స్పందించి ఖాళీగా వున్న భవనాన్ని రెడీ చేసి ఇస్తే విపి ఆర్ పౌండేషన్ వారు మినరల్ వాటర్ ప్లాంట్ పెడతారు. ప్రజల కోరికను నెరవేర్చండి.

## జెండాదిబ్బ టిడిపి అధ్యక్షులుగా నారాయణనాయుడు



**సంగం జూన్ 29 ప్రభాతవార్త** సంగం మండలం జెండాదిబ్బ గ్రామానికి చెందిన కె.నారాయణనాయుడ్ని నియమిస్తు అధిష్టానం ఆదేశాలు జారీ చేయడంతో జెండాదిబ్బలో టిడిపి శ్రేణులు సంబరాలు చేశారు. మై నార్టీ నాయకులు చిన్న జబ్బార్ ,యువకులు కేకును కట్ చేసి నారాయణనాయుడుకి తినిపించారు. ఈ సంద ర్భంగా నారాయణనాయుడు మాట్లాడుతు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకి, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌కి, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, గిరినాయుడుకి, మండల పార్టీ అధ్య క్షులు బాణా శ్రీనివాసులురెడ్డికి,మండలంలోని నాయకులందరికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలి పారు. పార్టీ అభ్యున్నతికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి రాక నేడే



**అనంతసాగరం, జూన్29, పభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సోమవారం అనంతసాగరం రానున్నట్లు మండల వైసిపి కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి ఆదివారం తెలిపారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఉపాధ్యాయుడు వై.ఎస్.ఆర్.టిఎ రాష్ట్ర కార్యదర్శి మెట్టుకూరు సుబ్బారెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు. మండలంలోని వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## 3న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నెల్లూరు రాక



**ఆత్మకూరు, జూన్29ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వ రెడ్‌బుక్ రాజ్యాం గంతో అక్రమంగా అరెస్ట్ అయి నెల్లూరు కేంద్ర కారాగారం లో రి మాండ్‌లో ఉన్న జిల్లా వైసి పి అధ్యక్షుడు , మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో ములాఖత్ అయ్యేందుకు జులై 3న ఉదయం 9గంట లకు వైసిపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నెల్లూరుకు రానున్నా రని ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేక పాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. జిల్లా పార్టీ అధ్యక్షు లు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అక్రమ అరెస్ట్‌ను నిరిసిస్తూ , మా జీ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డికి మద్ధతుగా జులై 3న ఆత్మకూరు నియోజ కవర్గంలోని ప్రతి గ్రామం, వార్డు నుండి స్వచ్ఛందంగా నాయకులు , కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని విక్రమ్‌రెడ్డి కోరారు

## ఇకనైనా మారండి



**కోవూరు, జూన్ 29 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో కేడీలుగా, అనుమాని తు లుగా నేరస్తులుగా రికార్డుకెక్కిన వారు ఇకనైనా తమ తీరు మా ర్చుకుని సమాజంలో కలిసిపో వాలని కోవూరు ఎస్సై రంగ నాథ్ గౌడ్ తెలిపారు. కోవూరు లోని పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారితేనే మీ బతుకులు మెరుగపడతాయని, బుద్దిగా మలుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.